# అసాధ్యుడు, అనితర సాధ్యుడు
# అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | ఆయనది విస్మరించలేని చరిత్ర | 7 |
| 2 | బ్రిటన్ – జర్మనీ రక్తం | 15 |
| 3 | బాల్యంలోనే దూకుడు | 24 |
| 4 | సైనిక శిక్షణతో జీవితంలో మలుపు | 31 |
| 5 | వ్యాపారంలో తొలి అడుగులు | 42 |
| 6 | వెనుదిరగని వ్యక్తిత్వం | 49 |
| 7 | మీడియాతో కయ్యాలు వియ్యాలు | 69 |
| 8 | శృంగారంలో 'ట్రంపరి'తనం | 80 |
| 9 | రాజకీయమూ అతనికి క్రీడే | 103 |
| 10 | అధ్యక్షుడుగా ట్రంప్ | 128 |
| 11 | ట్రంప్, మోదీ– మార్పుకు చిహ్నాలు | 137 |
| | ఉపసంహారం | 155 |

# 1
# ఆయనది విస్మరించలేని చరిత్ర

డోనాల్డ్ ట్రంప్ ఎవరు? ఇవాళ ప్రపంచమంతా ఆశ్చర్యపోయి మాటలను, చేష్టలను చూస్తున్న ఈ వ్యక్తి ఎవరు? ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ నాయకుల మాటల్లోనూ, ప్రముఖ వ్యాపార వేత్తల మాటల్లోనూ ప్రముఖంగా వినపడే ఈ వ్యక్తి ఇవాళ అమెరికా అధ్యక్షుడు. ఎవరూ ఆయన గురించి విస్పష్టంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయలేరు. ఆయనను అతిగా ప్రశంసించేవారున్నారు, అంతే స్థాయిలో వ్యతిరేకించే వారున్నారు. అసలు ఆయన గురించి ఏమి ఆలోచించాలో, ఆయనతో ఎలా వ్యవహరించాలో ప్రపంచం బుర్రకు ఇంకా తట్టడం లేదు. అసలు ఎవరికైనా మధ్యేమార్గమే లేదు ఆయనని ప్రేమించాలి, లేక ద్వేషించాలి. నిజానికి ట్రంప్ ఎవర్నీ సంతోషపెట్టాలని తానే అనుకోనప్పుడు, తన శైలే తన జీవితంగా, తన దూకుడే తన తత్వంగా, తన దారే రహదారిగా ముందుకు వెళుతున్న డోనాల్డ్ ట్రంప్ చరిత్ర చెత్తబుట్టలో పడేయాల్సిన వ్యక్తి మాత్రం కాదు. ప్రపంచ చరిత్ర ఒక పంథాలో సాగుతున్నప్పుడు ఆ చరిత్రలో తనకంటూ తానే ఒక అధ్యాయం సృష్టించుకుని తన జీవితాన్ని మాత్రమే కాదు, ప్రపంచ ప్రజల జీవితాలను కూడా నిర్దేశించే ఈ వ్యక్తిని ఏ చరిత్ర విస్మరించగలదు? అందుకే ఆయన జీవితం చాలా మందికి ఆసక్తి కరంగా అనిపిస్తుంది.

చాలా మంది ఆయన వ్యక్తిత్వాన్ని విశ్లేషించారు. దుందుడుకుగా, దుస్సాహసిగా, ఎవరూ ఊహించలేని లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలగా వెళ్లే ఈ వ్యక్తికి తనకు ఏం కావాలో, దాన్ని ఎలా సాధించుకోవాలో తెలుసని చిన్నతనం నుంచీ నిరూపించాడు. కార్ల రేసులో ఎక్కడినుంచో ప్రవేశించి, నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపి అన్ని కార్లనూ దాటుకుని, అవసరమైతే వాటిని ఢీకొని పక్కన పడేసి అంతిమ రేఖను దాటగలిగిన వ్యక్తి తానని ట్రంప్ నిరూపించాడు.